## దారకానిపాడు ఘటన బాధితులను పరామర్శించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని వెల్లడితన వంతుగా 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన విపిఆర్ గుడ్లూరు మండలం దారకానిపాడులో జరిగిన హత్యోదంత బాధితులకు అండగా ఉంటామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో కలిసి నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తిరుమలశెట్టి భార్గవ్ ను పరామర్శించారు. భార్గవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అతని కుటుంబ సభ్యులకు 2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడ కృషి చేస్తున్నారని చెప్పారు. తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు ని హత్య చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక సహాయం, భూమి అందజేసినట్లు చెప్పారు. పరామర్శలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలుపుదాం

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి ఆనంతో కలెక్టర్ సమావేశం



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** అన్ని రంగాల్లో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం కలిసి కృషి చేద్దామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించారు. శుక్రవారం నెల్లూరు సంతపేటలోని దేవాదాయశాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న వివిధ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే గత ఐదురోజులుగా జిల్లాలో కురిసిన భారీ వర్షాల ప్రభావం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న తక్షణ చర్యల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో సోమశిల ప్రాజెక్టు, తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయం కలగకుండా తీసుకున్న చర్యలు, ఎప్పటికప్పుడు డ్రైన్స్ పూడికతీయడంతో వాహనదారులు, పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం కలెక్టర్‌కు సూచించారు.

## నెల్లూరులో మంత్రి ఆనంతో సమావేశమైన 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు పర్యటనలో భాగంగా నేడు 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ విజన్ 2047 అమలులో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా అమలు చేయనున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న జాతీయ ఆహార భద్రత చట్టం, పూర్తి కావాల్సిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సూచికలు, పీఎం ధన ధాన్య కృషి యోజన ప్రయోజనాలు అమలు కావాల్సిన నాలుగు జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు, నూతన దేవాలయాల నిర్మాణం కోసం, పునర్నిర్మాణం కోసం నిధులు తదితర అంశాలపై విపులంగా వీరివురి మధ్య చర్చ జరిగింది.

## కర్నూలు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారాయణ

- బస్సు దగ్ధమై పలువురు చనిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసిన మంత్రి



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు చనిపోవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

## పేద, మధ్యతరగతి ప్రజలను వేధించవద్దు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాత వార్త :** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలను లంచాల కోసం వేధించవద్దని నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు రావడంతో శుక్రవారం తన కార్యాలయంలో జిల్లా కేంద్రంలోని జిల్లా రిజిస్ట్రార్ ఆంజనేయులతో పాటు బాలాజీ నగర్ రిజిస్ట్రార్ లతో ఆయన సమావేశం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రజలు తమ అవసరాల కోసం వివిధ ఆస్తులు,కొనుగోలు అమ్మకం కోసం వస్తుంటారని వారిని వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనకు వచ్చిన పలు ఫిర్యాదులను సమీక్ష సమావేశం సందర్భంగా వెల్లడించి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, పద్ధతి మార్చుకోవాలని పేదల జోలికి మాత్రం రావద్దని వారిని వేదించవద్దన్నారు. సమీక్ష సమావేశం వాడి వేడిగా సాగింది.

## ప్రభుత్వం ఎవ్వరినీ దస్తావేజు లేఖరులుగా నియమించలేదు

- లైసెన్స్ ఇవ్వలేదు - జిల్లా రిజిస్ట్రారు బాలాంజనేయులు వెల్లడి

**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎవ్వరినీ దస్తావేజు లేఖరులుగా నియమించలేదని, ఎవ్వరికి దస్తావేజు లేఖరులుగా లైసెన్స్ ఇవ్వలేదని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలందరికీ తెలియజేస్తూ జిల్లా రిజిస్ట్రారు బాలాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ప్రజలు తమకు తామే ఐజీఆర్ఎస్ (డబ్లూడబ్ల్యూడబ్ల్యూ.రిజిస్ట్రేషన్.ఏపి.జిఒవి.ఐన్) వెబ్ సైట్ నందు కల నమూనాలను ఉపయోగించుకుని దస్తావేజులు తయారు చేసుకోవచ్చుఅని పేర్కొన్నారు. సీఎఫ్ఎంఎస్ నందు చలానాలు చెల్లించి ప్రజలకు కావలసిన సమయంలో స్లాట్ బుక్ చేసుకొని నేరుగా సబ్‌రిజిస్ట్రార్లని సంప్రదించి తమ దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునని వివరించారు. ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు, భూములకు సంబంధించినటువంటి నిషేధిత భూములా జాబితా, మార్కెట్ విలువలు, ఎన్ కంబ్రన్స్ సర్టిఫికేట్లు మొదలగునవి, పైన పేర్కొన్నట్టు వంటి వెబ్ సైట్ నందు ఉచితంగా చూసుకోవచ్చు అని పేర్కొన్నారు. హిందూ , స్పెషల్ వివాహముల కొరకు కూడా పైన పేర్కొన్న వెబ్ సైట్ నందు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చు అని తెలిపారు. మా కార్యాలయ సేవల కోసము మధ్యవర్తులని ఆశ్రయించి అనవసరంగా మోసపోవద్దని తెలియజేశారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వారు ప్రజలకు సకాలంలో సేవలందించకపోతే, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చిన యెడల తగు శాఖాపరమైన చర్యలు తీసుకొనున్నట్లు వివరించారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కండలేరులో 59.905 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), అక్టోబరు 24, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయం నాటికి 59.905 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 4600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 3310 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 100 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కుల చొప్పున మొత్తం 3450 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## శోకసంద్రంలో గోళ్ళవారిపల్లె

- బాధితుల గోడు వింటుంటే గుండె తరుక్కుపోతోంది
- ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదు
- కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి పరామర్శ
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది
- నా తరుపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా ఎంపీ వేమిరెడ్డి
- చనిపోయిన వారిని తీసుకురాలేము.. కానీ ఆ కుటుంబానికి అండగా ఉంటాము
- మృతుని కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే ఆర్థిక సహాయం







**వింజమూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాద ఘటనలో మండలంలోని గోళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్ (31) ఆయన సతీమణి అనూష (27) కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4)లు శుక్రవారం తెల్లవారుజామున కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలోని ఉల్లెందుకొండ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ఘటనలో బస్సు అగ్నికి ఆహుతై సంఘటనలో మృతి చెందిన విషయం విధితమే. దాంతో గోళ్ళవారిపల్లె గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గోళ్ళవారిపల్లె గ్రామంలోని గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలుకాగా కుమారుడు రమేష్ తన అక్క ధనమ్మ కుమార్తెను వివాహం చేసుకున్నారు. కాగా వారికి ఇద్దరు పిల్లలు వారితో కలిసి బెంగుళూరులో నివాసం ఉంటూ అక్కడే ఒక ప్రైవేటు కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బెంగుళూరు నుండి తన సమీప బంధువు కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు యాత్రకు వెళ్లారు. యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హుటా హుటీన శుక్రవారం ఉదయం గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కర్నూల్‌లోని మృతదేహాలను గుర్తించేందుకు దగ్గరుండి రమేష్ అక్కను, తల్లిని కర్నూలుకు ప్రత్యేక వాహనంలో పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోనే గోళ్ళ మాలకొండయ్య ఇంటి వద్దనే ఉంటూ పరిస్థితి తెలుసుకుంటూ కర్నూలు జిల్లా పాలనాధికారికి, ఎస్పీకి చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. సాయంత్రం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి మాలకొండయ్యను ఓదార్చారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి కుటుంబ పరిస్థితులను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎల్సీ రమణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, ఎంపీపీ ఇనగలూరు మోహన్‌రెడ్డి, జూం ల్లి రాజారావు, గురజాల వాసు నాయుడు, రవీంద ర్‌రెడ్డి, కలిగిరి మాజీ ఎంపీపీ మద్దతాని వెంకటేశ్వ ర్లు, దుత్తలూరు ఎక్స్ జడ్పీటీసీ పాముల సుబ్బరా యుడు, రావులకొల్లు సర్పంచ్ వెంగపనాయుడు, వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూద న్‌రావు, గణపం సుదర్శన్‌రెడ్డి, కేతిరెడ్డి వినోద్ రెడ్డి, షేక్ షరీఫ్, సొసైటీ డైరక్టర్ గని శ్రీనివాసన్ నాయుడు, ఏగినేని శ్రీనివాస నాయుడు, వింజమూరు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వింజమూరు కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుతో కరేడు రూపురేఖలు మార్పు

- కరేడులో ఇండస్ట్రియల్ హబ్..
- వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు..
- ఒకే చోట ఉపయోగకరంగా 500 ఎకరాల సేకరణ
- ఇస్కోలో పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తాం
- దగదర్తి, రామయపట్నం పోర్టుపనులు త్వరలో పూర్తి
- వార్త పత్రికతో ప్రత్యేక ఇంటర్వ్యూలో కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** జిల్లాలోని కరేడులో ఇండిస్ట్రియల్ హబ్ ఏర్పాటు భూసేకరణ చర్యలు వేగవంతం చేశామని కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. అక్కడక్కడా కాకుండా ఒకే చోట కొన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యేలా భూసేకరణను వేగవంతం చేశామని తెలిపారు. ఇలా 500 ఎకరాలను ఒకే ప్రాంతంలో ఒకే చోట సేకరించటం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కరేడులో సుమారు 4800 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 672,279 ఎకరాలను ఆవార్డు ప్రక్కియ పూర్తయిందని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో కరేడు రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని తెలిపారు. భూసేకరణకు రైతులు సహకరిస్తున్నారని తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలియచేశారు కరేడులో పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు అవస్తాయని పెర్కొన్నారు. ఇది కరోడుకు మాత్రమే కాకుండా మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలమని తెలిపారు. పరిశ్రమల కోసం తమ భూములను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయపరమైన పరిహారం అందిస్తుందని తెలిపారు.

**త్వరలో దగదర్తి విమానాశ్రయం**

జిల్లాలో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటు త్వరలో జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రామయపట్నం పోర్టు ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు.

**పీజీఆర్ఎస్ పై ప్రతేక దృష్టి**

కలెక్టరేట్లో జరిగే పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం పెంచామన్నారు. అర్జీదారులు ఏఏ సమస్యలపై వస్తున్నారు. వాటిని పరిష్కరించగలిగే అవకాశం పరిష్కరించలేకపోతే ఎందుకకు పరిష్కరించలేకపోతున్నామో తెలియచేసేలా, అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. భూముల సివిల్ తగాదాలకు సంబంధించి సమస్య పరిష్కరిలని వచ్చే వారికి కోర్టుకు వెళ్లాలని సూచిస్తున్నామని తెలిపారు. తమ వద్దకు వచ్చే ప్రజలు తమను ఎప్పుడైన కలవచ్చని అన్నారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు వచ్చే ఆర్జీదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు.

**ఆకర్షణగా కలెక్టరేట్**

కలెక్టరేట్ లో అధికారుల గదలు బాగుంటే సరిపోదని, మొత్తం కలెక్టరేట్ అందంగా, ఆకర్షణగా ఉండేలా మరమ్మత్తులు, పెయింటింగ్ చేయిస్తున్నామన్నారు. కలెక్టరేట్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కలెక్టరేట్లో అన్ని వసతులు త్వరలోనే తీసుకొస్తామని త్రాగునీరు మొదలగు అవసరాలన్నీ అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## విధులలో నిర్లక్ష్యం పనికిరాదు

-క్రమశిక్షణ అవసరమని సిబ్బందిని మందలించిన కమిషనర్
- షార్ట్ ఫాల్స్ పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధులలో నిర్లక్ష్యం పనికిరాదని, క్రమశిక్షణ అవసరమని సిబ్బందిని మందలించారు. అత్యవసర సేవలు అవసరమైన సందర్భంలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అలాగే విధుల నిర్వహణలో నిబద్ధత పాటించాలని సూచించారు. కేటాయించిన విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని, కేటాయించిన విధుల నిర్వహణపై ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రతి టౌన్ ప్లానింగ్ కార్యదర్శి ప్రతిరోజు ఫీల్డ్ విజిట్ వెరిఫికేషన్ వాళ్ళ వాళ్ళ సచివాలయ పరిధిలో తప్పక నిర్వహించాలని, ప్రాపర్ గా మానిటర్ చేయడంలో అధికారులు ఇచ్చిన ఆదేశములు పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కార్యదర్శులను ఉద్దేశించి కమిషనర్ హెచ్చరించారు. షార్ట్ ఫాల్స్ క్లియర్ చేసేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని, అలాగే సంబంధిత అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆదేశించారు. ఇందులో భాగంగా షార్ట్ ఫాల్స్ కు సంబంధించి సంబంధిత ఎల్టిపీలకు, యజమానులకు నోటీసులు జారీ చేయాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. అలాగే ఎక్కువ కాలం నుంచి పెండింగ్ ఉన్న లాగిన్లను బ్లాక్ చేయాలని కమిషనర్ సూచించారు. సకాలంలో సర్వీస్ రిక్వెస్టు పూర్తి చేయని సంబంధిత రెవెన్యూ సిబ్బందికి జీవో నెంబర్ 198 ప్రకారం జీతం నుండి 8 లక్షలు వరకు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ల నుంచి 16 లక్షల రూపాయలు నవంబర్ నెలకు రికవరీ చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, సూపరింటెండెంట్ నరేంద్ర, ఏ.సి.పి లు, టీ.పీ.బి.వోలు, వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్నా పొర్లు కట్టల పటిష్టతకు కృషి చేస్తాం

ఎమ్మెల్మే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** పెన్నానది పరివాహక ప్రాంతాలకు రక్షణగా ఉన్న పొర్లు కట్టల పటిష్టతకు కృషి చేస్తామని కోవూరు శాసనసభ్యులురావు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులుపాడు పొర్లుకట్ట, కాలువలపైన వున్న బ్రిడ్జి, జొన్నవాడ పొర్లు కట్టను ఆమె పరిశీలించారు. అనంతరం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు పెన్నా పొర్ల కట్టలకు నిధులు మంజూరుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవత్వం చాటుకున్నారని ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. 2021లో పెన్నానదికి భారీ వరదలు వచ్చిన సందర్భంగా బాపనపాడు వద్ద పొర్లుకట్టకు గండి పడ్డ విషయాన్ని స్థానికులు ఆమెకు వివరించారు. రానున్న రోజులలో గతంలో 2021 జరిగిన పరిస్థితులు తలెత్తకుండా పొర్లుకట్టలు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టనున్నట్లు తెలిపారు. 27న భారీ తుఫాన్ వస్తుందన్న వాతావరణశాఖ హెచ్చరికలనేపద్యంలో రేపటి నుండే మరమ్మత్తులు పనులు చేపట్టాలని ఆమె ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం హయంలో కరకట్టల గండ్లు పూడ్చే పనులు నాసిరకంగా చేయబట్టే నేడు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. 15 లక్షలు వెచ్చించి చేయనున్న బాపనపాడు,మినగల్లు, పొర్లు కట్టల తాత్కాలిక మర్మత్తులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపిడిఒ మంజుల, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కాగులపాడు సర్పంచ్ సురేష్, స్థానిక నాయకులు శంకర్,శివ,వవ్వేరు బ్యాంకు డైరక్టర్ మాల్యాద్రి, ప్రతాప్, ప్రసన్నకుమార్, సుధాకర్,వెంకటరత్నం, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, ఉమయ్యస్వామి, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ సుధాకర్, మండల నాయకులు బత్తల హరికృష్ణా, ఆర్ఐ శాంతి,సెక్రటరీ కావేరి, పెనుబల్లి నాయకులు మహేంద్ర, పంచేడు నాయకులు మౌళి తదితరులున్నారు.



## వానొస్తే గోదారి : ఎండొస్తే రహదారి

## అదే జగనన్న కాలనీలో రోడ్లు పరిస్దితి



**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగర పాలక పంచాయితీలోని మంగళి కట్ట హౌసింగ్ కాలనీ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముంపుకు గురైంది. రోడ్లున్ని వానొస్తే గోదారి...... ఎండొస్తే రహదారి..... అన్న చందంగా మారిపోయాయి. ఆక్కడ నివాసాలు వున్న వారి పరిస్దితి అత్యంత దయనీయంగా ఉంది. కనీసం వీధిలైట్లు కూడా లేక ఆకాలనీ వాసలు రాత్రి సమయంలో రోడ్డుపైకి రావాలంటే హడలి పోతున్నారు. ఈ కాలనీలలో మౌళిక



సదుపాయాల కల్పనలో ప్రజా ప్రతినిదులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహారిస్తున్నారో అర్ధం కావడం లేదని ఆకాలనీ ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కోవూరు శాసనస భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ స్పందించాలని ఆకాలనీ వాసులు కోరుతున్నారు.

## పంగిలి గ్రామానికి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోండి



రాపూరు,అక్టోబరు24ప్రభాతవార్త మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోట్టుకుపోయిన పంగిలి గ్రామ డైవర్షన్ రోడ్డుకు మరమత్తులు నిర్వహించి రాకపోకలను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. భారీ వర్షాలకు రోడ్డు కోట్టుకు పోవడంతో తమ గ్రామానికి రాకపోకలు భయం భయంగా నడక సాగిస్తున్నామన్నారు. అయితే మరలా వర్షాలు కురిస్తే తమ గ్రామానికి రాకపో కలు పూర్తిగా స్తంబిస్తాయని కోట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డుకు పెద్ద తూములు ఏర్పాటు చేసి ఇసుక బస్తాలతో మట్టి కట్టను ఏర్పాటు చేసి తమకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్లపై నీటిని తొలగించిన పంచాయితీ పాలకులు




**కలిగిరి, అక్టోబర్24, ప్రభాతవార్త;** కలిగిరి పంచాయితీ పాలక వర్గం శుక్రవారం కలిగిరిలోని రోడ్లపై ఉన్న నీటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై ఉన్న నీటితోపాటు లోతట్టు ప్రాంతాలైన వెంకన పాలెం యస్టీకాలనీ, కలిగిరిలోని లోతట్టుప్రాంతములో ఉన్న నీటిని జెపిజి సహాయంతో తొలగించారు.ఇటీవల ప్రభాతవార్తలో ఇది" మొదుగుకాదు రోడ్డేనండి"అనే శీరిషిక వెలువడిన సంగతి పాఠకులకు తెలిసిందే. వార్తకు స్పందిచిన పాలక వర్గం, అదేవిదంగా అధికారులు స్పందించి మురుగునీటితోపాటు లోతట్టు ప్రాంతాలలో నీటని తోలగించడంపై పంచాయితీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఈదూరు హరిజనవాడలో సానుకూల మార్పు

### - టిడిపి నేతల చొరవతో నీటి పైపుల ఏర్పాటు



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు హరిజనవాడ ప్రజలు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. సుమారు 22 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు కాలక్రమంలో కుంగిపోవడంతో, వర్షకాలంలో వీధులు పిల్లకాలువలను తలపించేవి. నీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి పెరిగి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల ఆవేదనను గుర్తించిన పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ తక్షణమే స్పందించగా, స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు మోచర్ల మధు చొరవ తీసుకొని హరిజనవాడలో నీటి పైపులు ఏర్పాటు చేయించారు. ఈ చర్యతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో హరిజనవాడ టిడిపి నేతలు ఎంబేటి ఆటో మస్తాన్,కమతం సురేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొని సహకరించారు. మా వాడలో ఇంత త్వరగా అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఊహించలేదు. మోచ్చర్ల మధు అధికారులు కలిసి పనిచేసినందుకు కృతజ్ఞతలు అని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఇప్పుడు సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో అధికారులు, నాయకులు చూపిన స్పందన అభినందనీయమైనది" అని స్థానికులు తెలిపారు.

## ప్రభాతవార్త ప్రభావంతో స్పందన



**విడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త** : మండల కేంద్రం జాన్ పేట కు వెళ్లే మలిదేవి డ్రైన్ వంతెనకు గుర్రపు డెక్క అడ్డుగా నిల్వ ఉండడంతో ప్రమాదపు అంచున మలిదేవి డ్రైన్ కథనాన్ని ( ప్రభాతవార్త)లో శుక్రవారం ప్రచురించడంతో స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ స్పందించి మలిదేవి డ్రైన్ లో ఉన్న గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో జాన్ పేట, మన్మధరావుపేట,చెలికల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వీఆర్వో దుర్గాప్రసాద్ ఉన్నారు. స్థానికులు ప్రభాతవార్తను అభినందించారు.

## కర్నూలు బస్ ప్రమాదంపై మేకపాటి తీవ్ర దిగ్భ్రాంతి



ఉదయగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త బస్ ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ గోళ్లవారిపల్లికి చెందిన భార్య భర్తలు గోళ్ళ రమేష్, గోళ్ళ అనూష వారి ఇద్దరు పిల్లలు మన్విష్, మన్విత్ బస్ ప్రమాదంలో మృతి చెందడం తనని తీవ్రంగా కలిచివేసిందని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మృతుని కుటుంబంకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని కుటుంబంని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఒక్కొక్కరికి రూ.50లక్షలు చొప్పున పరిహారం అందించి ఆ కుటుంబంకి తోడుగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి.

## జువ్వలదిన్నె లో సామాజిక అవగాహన సదస్సు




**బిట్రగుంట అక్టోబర్ 24 ప్రభాతవార్త :** మండలం జువ్వలదిన్నె సచివాలయంలో శుక్రవారం ఇస్కపల్లి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఆధ్వర్యంలో మత్స కారులకు సామాజిక అవగాహన సదస్సు జరిగింది. ఇస్కపల్లి మేరేయేన్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మత్స్యకారుల సమస్యలపైన ఆయా శాఖల అధికారులు తో మాట్లాడి వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమం లో మేరెయిన్ స్టేషన్ ఎస్ఐ లు కిషోర్ బాబు, జానకిరామిరెడ్డి,ఫిషరీస్, రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నిండా మునిగిన వరి రైతు

### - 1211.6 హెక్టార్లలో కోత దశలో నీట మునిగిన వరి
### - వేరుశనగ, సజ్జ పంటలు కూడా స్వల్పంగా నీటిపాలు



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో గత ఐదు రోజుల పాటు విస్తారంగా కురిసిన భారీ వర్షాలతో పలు మండలాల్లో కోత దశలో ఉన్న వరి పైరు నీట మునిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు 95 శాతం వరి కోతలు పూర్తయి రైతులంతా రబీకి సిద్ధమవుతున్న తరుణంలో ఈ భారీ వర్షాలు కొంత మంది రైతుల ఆశలపై నీళ్లు చెల్లాయి. 9 మండలాల్లో వరి పైరు నీట మునిగి రైతులు పూర్తిగా నష్టపోయారు. ఈ 9మండలాల్లో 1211.6 హెక్టార్లలో వరి పైరు నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లింది. శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు మండలాల వారీగా నీట మునిగిన వరి రైతుల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతసాగరం మండలంలో 10 గ్రామాల్లోని 536 మంది రైతులకు సంబంధించిన వరి పైరు 649.2 హెక్టార్ల, కలువాయి మండలం నాలుగు గ్రామాల్లోని 162 మంది రైతుల 206 హెక్టార్లు, ఆత్మకూరు మండలం ఐదు గ్రామాల్లోని 157 మంది రైతుల 144 హెక్టార్లు, చేజర్ల మండలం రెండు గ్రామాల్లోని 50 మంది రైతుల 105 హెక్టార్లు, కందుకూరు మండలంలోని ఒక గ్రామంలో 25 మంది రైతుల 31 హెక్టార్లు, మర్రిపాడు మండలం రెండు గ్రామాల్లోని 25 మంది రైతులకు సంబంధించిన 15 హెక్టార్లు, గుడ్లూరు మండలం మూడు గ్రామాల్లోని 86 మంది రైతుల 50 హెక్టార్లు, జలదంకి మండలం ఒక గ్రామంలోని ముగ్గురు రైతుల 6.4 హెక్టార్లు, ఉలవపాడు మండలం ఒక గ్రామంలోని 7 మంది రైతులకు సంబంధించిన 5 హెక్టార్లలో వరి పైరు నీట మునిగింది. కాగా వరికుంటపాడు మండలంలో ఐదు మంది రైతులకు సంబంధించిన ఆరు హెక్టార్ల వేరుశనగ పంట దెబ్బతింది. అలాగే అనంతసాగరం మండలంలో 4 హెక్టార్లలో సజ్జ, 2.4 హెక్టార్లలో వేరుశనగ పంట నీట మునిగి రైతులు భారీగా నష్టపోయారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

## జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు పీఆర్ఎన్ విద్యార్థినులు ఎంపిక



**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** నెల్లూరులోని ఏసీ స్టేడియంలో శుక్రవారం జరిగిన అండర్-14, అండర్-17 బాల్లి బాస్కెట్ బాల్ జిల్లా జట్టుకు కోవూరులోనిపచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నతకు చెందిన ఐదు మంది విద్యార్థినులు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి తెలిపారు.ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మాట్లాడుతూ అండర్-14 విభాగంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు సంగీత, మన్విక, పావనిలు .. అండర్-17 విభాగంలో నీతు, స్నేహ మహా లక్ష్మిలు ఎంపిక య్యారన్నారు. వీరిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీసేలా కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు సులోచన, స్వాతి,సునీత, పీఈటీ వెంకటసుబ్బమ్మలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## వైభవంగా కార్తీక శుక్రవారం పూజలు



కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు మురళి స్వామి, వంశీ స్వామి, భక్తులు ఉన్నారు.

## తడి చెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందజేయాలి



**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డిఅన్నారు.మండలం పోతిరెడ్డి పాలెం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తమ ఇంట్లో ని చెత్తను తడి చెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందజేయాలన్నారు. వీటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి నిసాఎడు ఐకాన్ అవార్డును అందుకున్న నేతాజీ సుబ్బారెడ్డి



**నెల్లూరు,అక్టోబరు24 ప్రభాతవార్త- విద్య** 2025 సంవత్సరానికి గానూ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూ ల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించే ఎడుఐకాన్ 2025 అవార్డును నగరంలోని స్థానిక శ్రీ నేతాజీ ఎమ్మెస్సార్ పైలట్ హై స్కూల్ చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి అందుకు న్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన అ వార్డుల భహూకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విశాఖ ఎంపి మతుకుమిల్లి భరత్, నిసా అధ్యక్షులు కులభూషణ్‌శర్మ, అపస్మా చీఫ్ మెంటర్ కృష్ణారెడ్డి, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తలసివిష్ణు ప్రసా ద్‌లు పాల్గొని ఎంబి సుబ్బారెడ్డికి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నేతాజీ సుబ్బారెడ్డి మా ట్లాడుతు మూడు దశాబ్దాలకు పైగా తమ విద్యాసంస్థల్లో వేల మంది విద్యార్థులను లాయర్లుగా, ఇంజనీర్లుగా,డాక్టర్లుగా, దేశ రక్షణ, వంటి రంగాల్లోకి పంపడం జరిగిందన్నారు. తాము చేసిన సేవలను గుర్తించి నేడు ఈ ఎడు ఐకాన్ అవార్డును తనకు అందించటం సంతోషంగా ఉందన్నారు. కాగా నెల్లూరుకు చెందిన నేతాజీ సుబ్బారెడ్డికి ఈ అవార్డు రావటం పట్ల అపస్మా నేతలు, పలు పాఠశాలల నిర్వాహకులు, ఉపా ధ్యాయ, విద్యార్థి సంఘాలు, హర్షం వ్యక్తం చేశాయి. అనంతరం విబిఆర్ పాఠశాల నిర్వాహకులు శ్రీని వాసులురెడ్డి, ఎస్‌విఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు లు అవార్డులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్లు రామానాయుడు, మల్లు శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాపూరు ఆర్టీసిలో డయల్ యువర్ డియం కార్యక్రమం

**రాపూరు,అక్టోబరు24ప్రభాతవార్త** ప్రయాణికుల సమస్యలను తెలుసుకునేందుకు శనివారం డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాపూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ అనీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యాహం 12 గంటల నుండి 1 గంట వరకు పోన్ నెం:9959225651 నెంబరుకు డిపో పరిధిలోని గ్రామాల ప్రయానికులు పోన్ చేసి వారి సమస్యలను తెలపాలని ఆయన కోరారు. పంచారామాల సందర్శనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు రాపూరు ఆర్టీసి డిపో నుండి పవిత్ర కార్తీక మాసములో శివునికి అత్యంత ప్రీతిప్రాతమైన, మహిమాన్వితమైన పంచారామాల సందర్శనకు సోమవారం ఒక్కరోజు బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ ఒక్క రోజు బస్సు యాత్రలో అమరేశ్వర స్వామి(అమరావతి), శ్రీ సోమేశ్వర స్వామి(భీమవరం).శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి(పాలకోల్లు), శ్రీ భీమేశ్వర స్వామి(ద్రాక్షారామం), శ్రీ కుమార భీమేశ్వర స్వామి(సామర్లకోట),లోని పంచారామ క్షేత్రాలను చూపించడం జరగుతుందన్నారు. ఆసక్తి కలిగిన భక్తులు తమ డిపో కార్యలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 6303036216, 7205593111, 7392886451, 9959225651 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**విడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తి గ్రామంలో పుచ్చలపల్లి అశోక్ కుమార్ రెడ్డి కి అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులతో పొలం వద్ద ఘర్షణ జరిగింది. వివరాలు ముసలి రామ కృష్ణ, మోచర్ల సాయికుమార్, పట్టపు రోహిత్ లు అశోక్ కుమార్ రెడ్డి పొలంలోకి తరచుగా పాడిపశులను తరలిస్తుంటారు. తమ పొలంలోకి రావడం పద్ధతి కాదని పలుమార్లు చెప్పేవారు. గురువారం తండ్రి వెంకటకృష్ణారెడ్డి పొలంలోకి వెళ్లి నిందితులను అడగగా ఘర్షణకు దిగి గాయపరిచారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## మనస్థాపనతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



- ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సౌందర్య -
కేజీబీవీ కళాశాల లెక్చరర్ పై చర్యలు తీసుకోవాలి

**విడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త** : మండలంలోని ఊటుకూరు పంచాయతీ కంచరపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న దినారి ఇంద్రజ కుమార్తె సౌందర్య గుడ్లూరు మండలం నందిపాడు గ్రామంలో కే జి బి వి కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇంద్రజ మాట్లాడుతూ తన భర్త వికలాంగుడు ఆటో నడుపుతూ కుటుంబ పోషణ జరుపుతు తమ మంచి చదువులు ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరికతో కేజీబీవీ కళాశాలలో చేర్చడం జరిగింది. కొంతకాలం నుండి అదే కళాశాలలో ఓ మహిళ లెక్చరర్ గా పనిచేస్తున్న ఆమె తమ బిడ్డను అనేక విధాలుగా అసభ్య కరమైన పదజాలం వాడుతూ ఇబ్బంది చేసేవారని పలుమార్లు తన బిడ్డ సౌందర్య మొరపెట్టుకుందని వెల్లడించారు. తన బిడ్డ 11వ తేదీ లెక్చరర్ కు భయపడి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. కళాశాల సిబ్బంది తమకు ఫోన్ చేసి సౌందర్య పడిపోయిందని తెలియపరచాలని తెలిపారు. హుటాహుటిన తన బిడ్డ కోసం కళాశాలకు వెళ్లి చూడగా చికిత్స కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని కళాశాల సిబ్బంది తెలిపారు. సౌందర్య పరిస్థితి ఇబ్బందికరంగా ఉండడం చూసి ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించామన్నారు. అప్పటికే సౌందర్య వెన్నెముక, శరీరంలో పలుచోట్ల ఇబ్బందికరంగా ఉందని డాక్టర్లు వెల్లడించినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నత అధికారులు కళాశాల లెక్చరర్ పై చర్యలు తీసుకుని తమ బిడ్డకు న్యాయం చేయాలని కోరుతున్నారు. చికిత్స పొందుతున్న సౌందర్యను గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి, నెల్లూరు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గాలి సుహాసిని, దళిత గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చెల్లా మాధవి, షేక్ రఫీ బాబు, మీనం గారి బాబు పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ వేమిరెడ్డి

### - ప్రమాదంలో నెల్లూరు జిల్లా వాసులు మృతి చెందడం విచారకరం




**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టీకూరు సమీపంలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్రంగా కలచి వేసిందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వెంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రమాదంలో ఇప్పటి వరకు 22 మంది మృత్యువాత పడటం ఆవేదనకు గురి చేసిందని, అందులో నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమేష్ అనూషతో సహా ఇద్దరు చిన్నారులు మృతి చెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనమైన విషయం హృదయవిదారకమని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పయిన కుటుంబాల పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాఉ. మృత్యుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారని చెప్పారు.

## బాలకృష్ణను విమర్శిస్తే నాలుక కోస్తా: నుడా చైర్మన్ కోటంరెడ్డి ఫైర్



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** నందమూరి బాలకృష్ణపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన సైకోతనానికి నిదర్శనం అని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మురిగినట్లు జగన్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీచ సంస్కృతి, రౌడీ సంస్కృతి దోపిడి, దౌర్జన్య సంస్కృతితతో రాష్ట్రాన్ని దోచుకొని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. 50 సంవత్సరాల సుదీర్ఘ కళామతల్లి సేవలో చరిత్ర సృష్టించిన బాలకృష్ణను విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే అనికోటంరెడ్డి అన్నారు. జగన్ ముందు తన మానసిక పరిస్థితి తెలుసుకోవాలని సూచించారు. జగన్ కంటే దొంగ, దోపిడి దారుడు ఎవ్వరూ ఉండరని వ్యాఖ్యానించారు. జె బ్రాండ్ మద్యంతో పేదల బతుకులు బుగ్గి చేసిన ద్రోహి దుర్మార్గుడు జగన్ అంటూ ధ్వజమెత్తారు. గౌరవప్రదమైన విశిష్టమైన ప్రెసిడెంట్ మెడల్ పేరును నీ జె బ్రాండ్ ముందుకు పెట్టావంటే అంతకంటే సైకోతనం ఎక్కడన్నా ఉంటుందా అంటు ప్రశ్నించారు. బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అసెంబ్లీలో బూతుల సంస్కృతిని తీసుకువచ్చిన దరిద్రుడు జగన్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. ఎన్టీఆర్ బిడ్డ భువనేశ్వరమ్మను నిండుసభలో వైసీపీ ఎమ్మెల్యేలు అవమానకరంగా మాట్లాడి నప్పుడు గాడిదలు కాస్తున్నావా అంటూ ప్రశ్నించారు. ఆడ వారి పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్న ఎమ్మె ల్యేలను ప్రోత్స హించిన దరిద్రమైన క్యారెక్టర్ జగన్ అంటూ వ్యక్తం చేశారు. ఆస్తి కోసం కన్న తల్లిని తోడబుట్టిన చెల్లిని రోడ్డున పడేసి.. ఎంతో మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను దారుణంగా హత్య చేయించిన నరరూప రాక్షసుడు జగన్ అంటూ మండిపడ్డాడు. చంద్రబాబు, లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులు సేకరించడానికి , పరిశ్రమలు తేవడానికి నిద్రాహారాలు మాని పని చేస్తుంటే రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ సైంధవుడిలా ఉన్నాడని విమర్శించారు. రాష్ట్ర పరిపాలన చేతకాని దద్దమ్మ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి బాలకృష్ణపై నోరు జారితే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అధికారం కోల్పోయేసరికి జగన్‌కు పిచ్చి పట్టిందని విమర్శించారు. హస్త ప్రజలు ఓట్లే ఇస్తే కనీసం అసెంబ్లీకి కూడా పోని జగన్ మరోసారి బాలకృష్ణపై అవాకులు చవాకులు మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు.

## ప్రపంచ పోలియో నివారణ దినోత్సవ కార్యక్రమం




**వింజమూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా వింజమూరులోని డాక్టర్ మా శిలామణి వైద్య శాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కే.మాశిలామణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పోలియో వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక దశలోనే చికిత్స చేయించుకున్నట్లయితే పూర్తిగా నయం అవుతుందన్నారు. దేశంలో ఇప్పటికే 53 పర్యాయాలు పోలియో వ్యాక్సినేషన్ చేయించారని, దాంతో 2014 మార్చి 27 కల్లా పోలియో నిర్మూలన అయిందని, ఇంకా అక్కడక్కడ కొన్ని కొన్ని మారుమూల ప్రాంతాలలో ఎక్కడో ఉందన్నారు. దానిని గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పోలియో వ్యాక్సిన్ మొట్టమొదటిగా కనిపెట్టిన అజోనా షాక్ షాబిన్ శాస్త్రవేత్తలు పోలియోకు మొట్టమొదటిగా వ్యాక్సిన్‌ని కనిపెట్టారని అదే విధంగా వారి పుట్టిన రోజును పోలియో నిర్మూలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పోలియో వ్యాధిని తొలి దశలోనే గుర్తించినట్లయితే నిర్మూలన అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అపోహాలు వీడి పోలియో లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని చికిత్స పొందినట్లయితే నివారణ సులభంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సంధిరెడ్డి మాలకొండ రాయుడు ట్రస్టు ఆధ్వర్యంలో గొడుగులూరు రామకృష్ణ, డాక్టర్ మాలశిలామణి ఆయన సతీమణి నిర్మలాదేవి దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో కాకుండా జిల్లా వ్యాప్తంగా పోలియో వ్యాధి నివారణ పట్ల మాశిలామణి చేసిన సేవలు అమోఘమని తెలిపారు. చిన్న పిల్లల వైద్యాధికారిగా ఎక్కడో రాయలసీమ ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఈ ప్రాంత వాసులకే కాకుండా అనేక జిల్లాల వాసులైన చిన్న పిల్లలకు కూడా జీవం పోసిన వైద్యాధికారిగా ప్రశంసలు అందుకున్నారన్నారు. అదే విధంగా వేలాది సంఖ్యలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి ప్రజల మన్ననలను పొందిన వైద్యాధికారిగా పేరు తెచ్చుకున్నారని చిన్న పిల్లల వైద్యాధికారి అంటేనే మా శిలామణి అనే విధంగా తల్లుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సేవలు అందించారన్నారు. ఇలాంటి వైద్యాధికారి మన ప్రాంతంలో ఉండడం మన అందరి అదృష్టంగా భావించవచ్చని రామకృష్ణ తెలియజేశారు. వైద్యశాల సిబ్బంది, స్థానిక నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, మంచాల శ్రీనివాస నాయుడు ఉన్నారు.

## శ్రీనివాసులురెడ్డిని సత్కరించి వైసీపీ నేతలు



**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైసీపీ లీగల్ సెల్ ఉపా ధ్యక్షులుగా నియమితులైన సీహెచ్ శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం వైసీపీ జిల్లా యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బా రెడ్డిశాలువా, పూలబొకేతో ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మ రింత ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్య క్షులు గాజుల మల్లికార్జున, మండల వైసీ పీ ప్రధాన కార్యదర్శి అల్లం రాజా, ఉపాధ్యక్షుడు జానా వెంకటేశ్వర్లు గౌడ్, మండల కార్యదర్శి నూకలపాటి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి బి. హేనసుజన్, పీడీ ఆదేశాల మేరకు ప్రొటెక్షన్ ఆఫ్ విమెన్ ఫ్రం సెక్సువల్ హరాస్మెంట్ అట్ వర్క్‌ప్లేస్ యాక్ట్, 2013 (పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం) పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా, ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనసుజన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని ఆంజనేయ సీ ఫుడ్స్ కంపెనీలో పోష్ చట్టానికి సంబంధించిన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసీసీ)లు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఆ కమిటీలు ఏర్పాటు చేయడానికి ఉద్దేశం, మహిళలు పని ప్రదేశాలలో భద్రతతో పనిచేయడానికి చట్టపరమైన రక్షణ కల్పించడమేనని వివరించారు. మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురైతే ఎలాంటి సందర్భాలలో ఫిర్యాదు చేయవచ్చో, షీ బాక్స్ లో ఫిర్యాదు ఎలా నమోదు చేయాలో, ఎంత సమయంలో పరిష్కారం లభిస్తుందో వివరంగా తెలియజేశారు. సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్ కె. షహనాజ్ మాట్లాడుతూ, జిల్లా సఖి కేంద్రం ద్వారా అందించే సేవలు, బాధిత మహిళలకు ఇచ్చే సలహాలు, సైబర్ నేరాలపై అవగాహన, హెల్ప్ లైన్ నంబర్ల వినియోగం గురించి వివరించారు. అలాగే పోష్ చట్టం అమలులో ఉన్న శిక్షల గురించి కూడా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణపై పాల్గొన్న వారిలో చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు. అసిస్టెంట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి. విజయ, లేబర్ ఆఫీస్ ఏ ఎల్ ఓ వెంకటేశ్వర్లు, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్ కె. షహనాజ్, లీగల్ ప్రతినిధి ఎన్. ప్రశాంతి, ఆంజనేయ సీ ఫుడ్స్ కంపెనీ హెచ్ ఆర్ శ్యాం, సంస్థ వర్కర్లు పాల్గొన్నారు.

## పొంగిన పిల్లి వాగు.. భద్రత చర్యలు చేపట్టిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం



**దగదర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త** ఈ మధ్య ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల దగదర్తి మండలం ప్రాంతమైన చౌటపృతీయుడు నుంచి శ్రీ రాంపురం పోయే రోడ్డు మార్గం పిల్లి వాగు పొంగి రోడ్డు కొట్టుకుపోయింది. అది తెలుసుకున్న ఎస్సై జంపని కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు, గ్రామ సర్పంచ్ పులి సీనయ్య, రెవెన్యూ సిబ్బంది ఆ ప్రదేశానికి వెళ్లి ఏ ప్రమాదం జరగకుండా వాహనదారులు నడక నడిచేవారు ఎవరిని పోకుండా ముళ్ళ కంచ వేశారు. అలాగే ఎవరు అటుగా పోకుండా పోలీసు సిబ్బందిని గస్తీగా ఉంచారు. ఎవరైనా పోవాలని సాహసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జంపని కుమార్ తెలిపారు.

## మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించిన కళాశాల యాజమాన్యం



**దగదర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త** దగదర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యాజమాన్యం శుక్రవారం మాలేపాటి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి భానుచందర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి భాను తమ కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు. కళాశాలకు ఏ అవసరం వచ్చినా ప్రతిసారి అండగా నిలుస్తూ కళాశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ తమలో ఒకరిగా ఉండే వారని, ఆయన ఇక లేరని తెలిసి భావోద్వేగ హృదయాలతో గుర్తు చేసుకున్నారు. మాలేపాటి రవీంద్రనాయుడు పెద్ద కుమారుడు అయినా మాలేపాటి నరేష్‌నాయుడు మాట్లాడుతూ మా తమ్ముడు భానుచందర్ మొదలు పెట్టిన మంచి కార్యక్రమాలు నేను దగ్గరుండి ఎవరికి అవసరమైతే నా తమ్ముడైన లోకేషన్ గాని, నన్ను అయినా ఏ అవసరమైన అడగొచ్చు అని, మేము చూసుకుంటామని వాళ్ళకి చెప్పడం జరిగింది.

## కర్నూలు బస్సు దుర్ఘటన కలచి వేసించి : ఎమ్మెల్యే



**కోవూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో దాదాపు 20 మంది సజీవ దహనం కాగా అందులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వింజమూరు మండల వాసులు మృత్యువాత పడడం పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంతో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బీద

**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త –వైద్యం** బెంగుళూరు నుండి హైదరాబాద్ బయలుదేరిన బస్సు కర్నూలు వద్ద దగ్ధమై ఎద్దఎత్తున ప్రాణనష్టానికి దారి తీయడం అత్యంత విషాదకరం అని ఎమ్మెల్సీ బీద దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరు మండలంలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలను జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలి. బస్సు ఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని కోరుకుంటూ, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని ఎమ్మెల్సీ బీద తెలిపారు.

## కర్నూలు జిల్లాలో జరిగిన గోర ఘోర రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అబ్దుల్ అజీజ్

**- ప్రమాదంలో నెల్లూరుకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబం కూడా ఉండడం మరింత విషాధకరం**

**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త–వైద్యం** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనమైన విషయం ఎంతో హృదయవిచారకమని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారిలో నెల్లూరుకుచెందిన గోళ్ల రమేష్ కుటుంబంకూడా ఉండటం మరింత విషాధకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూవారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికిగురైన వారికి ప్రభుత్వంఅన్నివిధాలా అండగాఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యసహాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారనిఅన్నారు.

## అత్యంత బాధాకరమైన ఘటన: ఎమ్మెల్యే



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో 22 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన రమేష్ కుటుంబం సజీవదహనం కావడం మరింత బాధాకరంఅన్నారు. రమేష్‌తో పాటు ఆయనభార్య, ఇద్దరుచిన్నారులు నిద్రలోనే చనిపోవడం జీర్ణిం చుకోలేని విషయం అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. బస్సు ప్రమాదం మృతుల ఆత్మకు చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ( పార్ధిస్తున్నానన్నారు.

## కర్నూలు బస్ ప్రమాదంపై బొల్లినేని తీవ్ర విచారం



**వింజమూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్ ప్రమాదం ఉదయగిరి నియోజకవర్గం వాసులను విషాధంలో ముంచింది. వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీకి చెందిన గోళ్ల రమేష్,గోళ్ల అనూషదంపతులు, వారి ఇద్దరు పిల్లలు మన్విష్, మన్విత్ ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ విషాధ ఘటనపై మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఈ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. ఒకే కుటుంబం నిండుగా నష్టపోవడం హృదయవిచారకమైన విషయం అని ఆయన అన్నారు. మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుంది. మా పార్టీ కూడా వారికి అండగా నిలుస్తుందని బొల్లినేని హామీ ఇచ్చారు.

## భారీ వర్షాలకు వచ్చే సమస్యల పరిష్కారానికి సిద్ధం



**కావలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కావలి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని కావలి మున్సిపల్ కమి షనర్ జి.శ్రావణ్ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్ నందు శుక్రవారం మాట్లాడారు గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు కారణంగా పట్టణంలో పలు చోట్ల సమస్యలు ఎదురు కావడం జరిగిందని తెలియజేశారు .ముఖ్యంగా అన్నపుగుంట, టిట్కో గృహాల వద్ద సమస్యలు ఎదురైనాయని తెలియజేశారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. పుర పాలక సంఘం కార్యాలయం నందు తుఫాన్ కి సంబంధించిన కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరికి ఏదైనా సమస్య వచ్చిన కంట్రోల్ రూమ్ కు తెలియచేయాలని కోరారు. భారీ వర్షాలు పడిన నేపథ్యంలో పట్టణ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలియజేశారు. కావలి పట్టణంలోని ఆర్వో ప్లాంట్లను కూడా తనిఖీలు చేపట్టి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీటి అందించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

## పొంగి పొర్లిన అన్నపుగుంట : రాకపోకలకు ఇబ్బందులు



**కావలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** కావలి వైకుంటపురం రైల్వే అండర్ పాస్ వర్గ ఉన్న అన్నపుగుంట ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా అన్నపుగుంటకు శుక్రవారం భారీగా నీరు చేరడం జరిగింది. దీంతో గుంటలోని నీరు పొంగి పొర్లడంతో రైల్వే అండర్ పాస్ ద్వారా నీరు వెళ్లడం జరిగింది. దీనితో అటుగా రాకపోకలు సాగిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగింది. ఒకానొక దశలో అటు ఇటు వెళ్ళలేని పరిస్థితిలో నీరు చేరడం జరిగింది. పాదాచార్యులు టూవీలర్ వాహనదారులు ఎంతో ఇబ్బందులకు గురికావడం జరిగింది. ఈ రైల్వేఅండర్ క్రాస్ ద్వారా వెళ్లే ప్రజలు,కళాశాలకు,పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగింది. పారిశుధ్య కార్మికులు ఎంతో శ్రమించి ఈ నీటికి అడ్డంకులు తొలగించి రాకపోకలను సజావుగా జరిగేందుకు కృషి చేయడం జరిగింది.

## కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం : ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 24, ప్రభా త వార్త:** కర్నూలు శివార్లలోని చిన్న టేకూరు వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కర్నూలు బస్సు ప్రమాదం దుర్ఘటనలో ఇద్దరు చిన్న పిల్లల సహా 19 మంది సజీవ దహనం కాగా 27 మంది సురక్షితంగా బయటపడ్డారన్నారు. అందులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం చాకలకొండ పంచాయతీ పరిధిలోని గొల్లవారి పల్లెకు చెందిన రమేష్, అనూషతో సహా వారి ఇద్దరు చిన్నారులు మున్విత, మనీష్ తో సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందటం అత్యంత బాధాకరం అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలియజేశారు.

## వైకాపా నేత మల్లికార్జున ను పరామర్శించిన : ప్రసన్న కుమార్ రెడ్డి



**కొడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండలం వెంకన్నపురం గ్రామానికి చెంది జిల్లా డిఎల్‌డి ఏ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ మందపల్లి మల్లికార్జున రోడ్డు ప్రమాదంలో గాయ పడి కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్‌లో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించివారి కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి మల్లికార్జున ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయనతోపాటు డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, ఏపీ ఎల్‌డిఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి, బందెల వెంకట రమణయ్య , శ్రీధర్,కాకి సుమన్ , దేవిరెడ్డి సాయి రెడ్డి పాల్గొన్నారు.

## మేరీ బహనా వీడియో ఆవిష్కరణ



**కొడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని గండవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆరవ తంగతి హిందీ పాఠ్యపుస్తకంలోని ఐదవ పాఠం "మేరీ బహనా" డిజిటల్ వీడియో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైనాలక్ష్మీకాంతం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా, కృత్రిమ మేధా వంటి నూతన సాంకేతికను విద్యారంగంలో ఉపయోగించి పాఠ్యాంశాలను చేరువ చేయడం అభినందనీయం, కృత్రిమ మేధా ఏఐ సహాయంతో ఈ గేయానికి వీడియోను ఎంతో స్వజనాత్మకంగా రూపొందించిన రూపకర్త గుంజి నాగభూషణం ను అభినందించారు. అనంతరం నాగభూషణం మాట్లాడుతూ ఈ గేయాన్ని ఈ దినము నుండే యూట్యూబ్లో అప్లోడ్ చేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులందరికీ అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, వి. బి శ్యామ్, ప్రసాద్, రంజానమ్మ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** వసతి గృహ సంక్షేమాధికారులు ఈ వర్షాకాలం సీజన్‌లో విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం కోవూరు, కావలి డివిజన్‌కు సంబంధించిన సంక్షేమాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ ముఖ్యంగా పదవ తరగతి వసతి గహాలు ఉన్న సంక్షేమాధికారులు ఇప్పటినుంచే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం ఫలితాలు ధ్యేయంగా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయడమే కాకుండా ఈ వర్షాకాలం పూర్తయ్యే వరకు విద్యార్థులకు తాగేందుకు వేడి నీరు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి నెల 2వ శనివారం నిర్వహించే వైద్య పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో రెండు వివిజన్ల సంక్షేమాధికారులతో పాటు కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

## తుఫాన్ షెల్టర్లు పరిశీలన తహాశీల్దార్ మత్స్యకారులు వేటకు వెళ్ళరాదు



**విడవలూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని మత్స్యకార గ్రామాలలో ఉన్న తుఫాన్ షెల్టర్ ను తహాశీల్దార్ కె.చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మత్స్య కారులతో ఆయన మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికలు ఉన్నాయి సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని వివరించి తెలిపారు. అదేవిధంగా వర్షాల కుసురక్షితంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల మాత్రమే బయటకు వెళ్లాలనితెలియజేశారు. ఆరుబయట,చెట్ల కింద, పొలా ల్లో, విద్యుత్ స్తంభాలు ఆవరణంలో ఉండరాదని కోరారు. ఆయనతోపాటు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## డీలర్లకు అవగాహన సదస్సు తహాశీల్దార్

**కొడవలూరు, అక్టోబర్ 24 ప్రభాత వార్త:** మండలంలో ఉన్న రేషన్ షాపుల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి నియమ నిబంధనలు పాటిస్తూ రేషన్ సరుకులు లబ్ధిదారులకు సకాలంలో అందజేయాలని తహాశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంలో డీలర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇటీవల నూతనంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు తప్పనిసరిగా అందజేయాలి, రేషన్ కార్డుదారుల ప్రక్రియలో తప్పిదాలు ఉంటే పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సరి చేయాలన్నారు. ప్రభు త్వం, జిల్లా అధికారుల ఆదే శాల ప్రకారం వికలాం గు ల కు, వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి సరుకులు ఇవ్వాలి, యధా సితిగా మిగిలిన వారికి ఒకటవ తేదీ నుండి అందచేయాలన్నారు. సివిల్ సప్లై డిటి బాల కోటమ్మ, డిప్యూటీ తహాశీల్దార్ సా రంగ పాణి పాల్గొన్నారు.



## ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించిన మండల అధికారులు



**ఉదయగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు, ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరిలోని నూతన భవన సముదాయం నందు ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులు ఇంకనూ ఆధార్ అప్డేషన్ చేసుకోని వారి కోసమే ప్రత్యేకంగా ఈ ఆధార్ సేవా కేంద్రంను ఉదయగిరి నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు సేవలు అందించబడతాయని ఈ మ్యాండేటరి బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ సేవలు ఎవరైతే విద్యార్థులు ఆధార్ అప్డేషన్ కాలేదో ఆ విద్యార్థులు తప్పనిసరిగా పేర్లలో మార్పులు చేర్పులు ఉన్న యెడల, నూతనంగా ఆధార్ నమోదు చేసుకొనుటకు ఆధార్ కార్డు నందు ఏదైనా అప్డేషన్ ఉన్న యెడల కూడా ఈ ఆధార్ సేవా కేంద్రానికి విచ్చేసి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని రైతు సేవా కేంద్రం

### ఆందోళనలో అన్నదాతలు - లక్షల రూపాయల నిధులు వృధా



**వరికుంటపాడు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** రైతన్నల కష్టం తీర్చేందుకు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠా త్మ కంగా తీసుకువచ్చిన రైతు భరోసా కేంద్రాలు( రైతుసేవా కేంద్రం) లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్పటికి ఫలితం లేకుండా పోయింది. కనీసం ప్రారంభానికి కూడా నోచుకోకుండా కంప్రతుమ్మచెట్ల మధ్య నిరూపయోగంగా మిగిలిపోయింది. మండలంలోని జి.కొండారెడ్డిపల్లి గ్రామంలో సుమారు 20 లక్షలతో ఆ రైతు సేవా కేంద్రాన్ని అన్ని హంగులతో నిర్మించినప్పటికి ఇంత వరకు అధికారుల వైఖరి పుణ్యమా అని ప్రారంభానికి నోచుకోకపోవడం దారుణం. ఆ కేంద్రంలోకి వెళ్లేందుకు కనీసం దారి కూడా లేకపోవడంతో అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రారంభానికి నోచుకోక అలంకారప్రాయంగా ఉన్న ఆ కేంద్రాన్ని అక్కడ ఎందుకు నిర్మించారో అర్థం కాని పరిస్థితుల్లో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఆ కేంద్రం వైపు అధికారులు, సిబ్బంది ఏనాడు కన్నెత్తి చూడకపోవడంతో పాటు, రైతులకు అవసరమైన సమావేశాలు నిర్వహించిన దాఖలాలు కనిపించకపోవడంతో అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందో తేటతెల్లం అవుతుంది. దీంతో అసలు ఆ కేంద్రాన్ని రైతుల కోసం నిర్మించారా..? లేక నిధులు ఎక్కువయ్యి ఖర్చు చేశారా అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రైతు భరోసా కేంద్రం పరిధిలో వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు అధికంగా పండుతున్న అక్కడ ఆ కేంద్రాన్ని ఎందుకు ఉపయోగించలేకపోతున్నారో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికి అయినా ఉన్నతాధికారులు స్పందించి ఆ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## రైతులకు సబ్సిడీ పైన వరి విత్తనాలు అందించాలి

**బిట్రగుంట అక్టోబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం లో వరి నాట్లు సీజన్ వచ్చి రైతులందరూ నార్లు పోసుకుంటున్న సమయంలో రైతులకు సబ్సిడీ పైన వరి విత్తనాలు సరఫరా చేయాలని వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్ మండల, జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలను సరఫరా చేయటం జరిగిందని, కానీ ప్రస్తుతం వర్షాలు పడి రైతులందరూ కూడా ముమ్మరంగా నార్లు పోసుకుంటున్న గా ఇంతవరకు ప్రభుత్వం నుండి విత్తనాలు సరఫరా చేయటం జరగలేదని ఆవేదన చెందారు. దీనివలన రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర విత్తనాలను అధిక ధరలకు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆ విత్తనాలు సరైనవో కాదో నిర్ణయించటం కష్టంగా ఉందని, ఈ విధంగా కూడా రైతులు నష్టపోవడం జరుగుతుందని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలో ఎన్ని ఎకరాలలో వరి నాటుతారు వాటికి ఎన్ని విత్తనాలు అవసరం అవుతాయో వెంటనే వ్యవసాయ అధికారులు చేత అంచనా వేయించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు సరఫరా చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



**వరికుంటపాడు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** మండలంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలు అన్నింటిని పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కుద్దూస్ భాష తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్‌లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే ఆయన సంబంధిత సిబ్బందితో వెంటనే పరిష్కారం చూపాడు. సమస్యల పరిష్కారం కోసమే సుమారు 2గంటల సమయం పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగ ప్రవహించిన ఊళ్ళవాగు...ముందస్తు చర్యలు తీసుకున్న ఎఐ



**జలదంకి, అక్టోబర్24,ప్రభాతవార్త:** మండలం గోపన్నపాళెం సమీపంలోని ఊళ్ళవాగు శుక్రవారం ఉధృతంగ ప్రవహిస్తుంది. దీంతో తిమ్మస ముద్రం మార్గంలో రాకపోకలు స్థంబించాయి. ఆ మార్గంలో గోపన్నపాళెం,గట్టుపల్లి,చింతల పాళెం, కేశవారం ,తిమ్మ సముద్రం, దాసరిఅగ్రహారం, అన్నవరం గ్రామాలు వున్నాయి. వాగు ఉదృతితో ఆయాగ్రామల ప్రజలు,ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటు జలదంకినుంచి వెళ్ళే వారు,అటు తిమ్మసముద్రం ప్రాంతాలనుంచి వచ్చేవారు వాగువద్దకు చేరుకొని పరిస్థితిపై దిగాలుచెందారు. కొందరు ధైర్యంచేసి చప్టాపై దాటేందుకు ప్రయత్నం చేశారు విషయం ఎస్ఐ లతీవున్నీషా దృష్టికి రాగ ఆమె చామదల సంఘటన నేపద్యంలో తనసిబ్బందితో వాగు వద్దకు చేరుకొంది. ప్రస్తుతం వాగు తీవ్రతను గూర్చి స్థానికులతో చర్చించింది. రోడ్‌పై కంపను ఏర్పాటుచేయించింది. ఎవ్వరుకూడ సాహసం చేయకండి కొద్ది గంటల్లో వర్షంలేకపోతే ప్రవాహం తగ్గుతుంది అనంతరం దాటవచ్చని కౌన్సిలింగ్ ఇచ్చింది. దాని ప్రకారం సిబ్బందిని కాపలాపెట్టింది. రెవెన్యూ సిబ్బందికూడ వాగువద్దనే తిష్టవేశారు. పగలు వర్షంలేకపోవడంతో ఉదృతి తగ్గడంతో రాకపోకలు సాగాయి. ఎస్ఐ చర్యలగూర్చి అందరు కొనియాడారు.

## ఆధార్ అప్డేట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**వింజమూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త** యుఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి వ్యక్తి 5 నుండి 7 సంవత్సరాల లోపు, 15 నుండి 17 సంవత్సరాల లోపు రెండు సార్లు తప్పనిసరిగా తమ యొక్క ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి 17 సంవత్సరాల లోపు ఆధార్ అప్డేట్ చేయని వింజమూరు మండలానికి చెందిన 1400 మంది పాఠశాల కళాశాల విద్యార్థులు ఉన్నారన్నారు. వారికి ఉచితంగా ఆధార్ అప్డేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. ఇందుకోసం శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాల బాలికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఉచితంగా ఆధార్ అప్డేట్ క్యాంపులను ఏర్పాటు చేశారు. కావున విద్యార్థినీ, విద్యార్థులు తమ ఆధార్ అప్డేట్ ను తప్పనిసరిగా సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు.

## వ్యాసరచన పోటీలను పరిశీలించిన ట్రైనీ ఎస్సై



కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కోవూరు ట్రైనీ ఎస్సై అనూష పరిశీలించారు. ఈ సందర్భంగాఆమె విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, హెడ్ కానిస్టేబుల్ సతీష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జోరువానలు : స్తంభించిన రాకపోకలు

### - కాజ్‌వేపై పొంగుపొర్లుతున్న వాగులు- 5 గ్రామాలకు రాకపోకలు నిల్

### - వారంరోజులుగా చేజర్ల మండలంలో ఇదే దుస్థితి



**చేజర్ల అక్టోబర్ 24 ప్రభాతవార్త** చేజర్ల మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న జోరువానలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే రహదారిపై కాజ్‌వేలుపై పొందిపొర్లుతున్న వాగుల ప్రవాహం రాకపోకలకు అడ్డంకిగా మారింది. కాజ్‌వేలు ఎత్తు పెంచి హైలెవల్ బ్రిడ్జిలుగా రూపొందిస్తే తప్ప ఈ సమస్యకు శాశ్విత పరిష్కారం దొరకదని గ్రామీణులు వాపోతున్నారు.వివరాలకు వెళితే యనమదల,తూర్పు కంభంపాడు మధ్యఉన్న నల్లవాగుపై ఉన్న కాజ్‌వే నీటి ప్రవాహంతో నిండి ఉండడంతో గత 5 రోజులుగా రాకపోకలకు అంతరాయం ఏర్పండింది.యనమదల తూర్పు కంభంపాడు,కోటి తీర్థం, బిల్లుపాడు,కాకివాయి, గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే గొల్లపల్లి వద్ద ఉన్న పందల వాగుపై పొంగి పొర్లడంతో కాజ్‌వేపై రాకపోకలు స్తంభించాయి.ఈ ప్రాంతంలో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.వర్షాలు ఆగినప్పటికి సోమశిల జలాలను దక్షణ కాలువకు విడుదల చేయడంతో చెరువులు, అలుగుపారి రాకపోకలను స్తంభింప చేస్తున్నాయి.రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అయినా చొరవ చూపి ఈ గ్రామాల రాకపోకలు కొనసాగే విధంగా కాజ్‌వేల స్దానంలో హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు.

## శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి నూతన ఆలయానికి సోమిరెడ్డి చే శంకుస్దాపన



**మనుబోలు అక్టోబర్ 24 ప్రభాతవార్త** మండలం కొమ్మలపూడి గ్రా మం లో శుక్రవారం సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పర్యటించారు. స్దానికనాయకులు మన్నెమాలబాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం టిటిడి ద్వారా 15 లక్షలు మంజూరైన శ్రీదేవి ,భూదేవి సమేత చెన్నకేశవస్వామి నూతన ఆలయానికి ఆయన చేతులు మీదుగా శంకుస్దాపన చేశారు. ఈ సందర్బంగా సోమిరెడ్డి మాట్లాడుతు నాచేతుల మీదుగా ఆలయ శంకుస్దాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, మన్నెమాల ఆదినారాయణరెడ్డి,రఘురాంనాయుడు, మన్నెమాల శ్రీనివాస్‌రెడ్డి, మురళీనాయుడు,చిట్టిబాబు, ఏడి శివనాయక్ ఏవో వెంకటకృష్ణయ్య పాల్గోన్నారు.

## ఆర్డీఒగా పదోన్నతి పొందిన సోమ్లానాయక్‌ని సన్మానించిన జనసేన నాయకులు



**సంగం అక్టోబర్ 24 ప్రభాతవార్త** ఆర్డీఒగా పదోన్నతి పొందిన సంగం తహసిల్దారు సోమ్లానాయక్‌ని జనసేన పార్టీ సంగం మండలం సీనియర్ నాయకులు,ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి భాను కిరణ్ ఆద్వర్యంలో జనసేన నాయకులు తహసిల్దారుని శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా బాను కిరణ్ మాట్లాడుతు ఆర్డీఒగా పదోన్నతి పొందిన తహసిల్దారు సోమ్లానాయక్ ఏ పదవిలోకి వెళ్ళినా ఆపదవికి వన్నె తెస్తారనిఅన్నారు. అన్నారెడ్డిపాళెం జనసేన నాయకులు సబ్బుభాను, సంగం మండలం టౌన్ సీనియర్ నాయకులు రాపిన అనీల్‌కుమార్, పాల్గోన్నారు.

## గిరిజనుల ఇండ్ల నిర్మాణంలో అవినీతి : సోమిరెడ్డి



**మనుబోలు అక్టోబర్ 24 ప్రభాతవార్త** మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో గిరిజనుల ఇళ్ళ నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొమ్మలపూడి గ్రామంలో విద్యార్దులకు గిరిజనులకు పుస్తకాలు పెన్నులు, గొడుగులు, వృద్దులకు, దుప్పట్లు అందజేశారు. రైతులకు యూరియాను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అమాయకులైన గిరిజనులను సులభంగా మోసం చేస్తున్నారన్నారు. 13 ఇళ్ళ నిర్మాణానికి 570 సిమెంట్ బస్తాలు 3400 కిలోల స్టీలు 8 లక్షల నగదను తీసుకొని ఒక ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఏ పార్టీ అయినా ఆ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన సూచించారు. టిడిపినాయకులు గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, మన్నెమాల బాస్కర్‌రెడ్డి, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, రఘురాం నాయుడు, మన్నెమాల శ్రీనివాస్‌రెడ్డి, మురళీనాయుడు, చిట్టిబాబు, ఏడి శివనాయక్, ఏవో వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.

## మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ



**దగదర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త** టీడీపీ సీనియర్ నాయకులు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు హఠాన్మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు జిల్లా దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి మంత్రి నారాయణ శుక్రవారం వెళ్లి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భాను చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బానాయుడు ఆలస్యమైనా కోలుకుని క్షేమంగా బయటకు వస్తారు అనుకున్నామని.. ఇలాంటి విషాదకరమైన వార్త వినిపించిందన్నారు. ఎంతో ఆత్మీయంగా ఉండే కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ దగదర్తి మండల అధ్యక్షుడిగా, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆయన తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివన్నారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేయడమే గాక కపటం లేని నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన అన్న మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు, యువ నేత మాలేపాటి భాను చంద్ర మరణించడం బాధాకరమని, ఆయన మృతి చెందిన 24 గంటల్లో సుబ్బానాయుడు మృతి చెందడం అత్యంత విషాధకరమన్నారు. సుబ్బానాయుడు మరణం టీడీపీకి తీరని లోటని కుటుంబ సభ్యులకు తట్టుకోలేని విషాదమని ఇరువురి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టకాలంలో ఆయన కుటుంబ సభ్యులకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని మాలేపాటి రవీంద్రనాయుడుకి మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడైన లోకేష్‌కి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. వారితో పాటు దగదర్తి టీడీపీ మండలం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కృష్ణంరాజు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరుకు చెందిన గడ్డం రత్నయ్య కుమార్తె భావ న, పృధ్వీ నిశ్చితార్థ వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. శుక్ర వారం వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరి గిన ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారా యణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, నెల్లూరు రూ రల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటనపై మంత్రి ఆనం దిగ్భ్రాంతి

**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** ప్రమాదంలో 22 మంది అందులో నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు దుర్మరణం చెందడం బాధాకరమని, మానవ తప్పిదాలతో జరిగిన ఈ దుర్ఘటన తీవ్రంగా కలచివేసిందని విచారం వ్యక్తం చేసిన మంత్రి ఆనం. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు అందరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టిందన్నారు. బాధితులకు వారి కుటుంబాలకు ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

## కార్మికుల శ్రేయస్సు పట్ల రాజీ పడేది లేదు

### - యూనిఫామ్, రెయిన్ కోట్ పంపిణీ : ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి





**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** ఆర్టీసీలో పనిచేసే కార్మికుల శ్రేయస్సు , సమస్యల పట్ల రాజీ పడేది లేదని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్న 80 మంది కార్మికులకు శుక్రవారం ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకుని యూనిఫామ్, రెయిన్ కోట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెదనద సంస్థ ఆర్టీసీ అని, ఇందులో పనిచేసే కార్మికులు , ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులే అన్నారు. అదే విధంగా జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు ఎంతో క్రమశిక్షణ కలిగిన వారని, విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ సంస్థ పురోభివృద్ధికి వారు కృషి చేస్తున్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ సంస్థ మనది అనే భావన కలిగి ఉంటే సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం పాటు పడుతూనే ఉందన్నారు. ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ మేనేజర్ ఇబ్రహీం మాట్లాడుతూ తాను మూడు దశాబ్దాలుగా ఆర్టీసీలో వివిధ హోదాలో పనిచేశానని, సురేష్‌రెడ్డి లాంటి వ్యక్తిని చూడలేదన్నారు. ఇటీవల ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు తేలికపాటి గాయాలు పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే విషయం తెలుసుకున్న సురేష్‌రెడ్డి మంత్రి నారాయణతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి వ్యక్తి జోనల్ ఛైర్మన్‌గా రావడం అదృష్టమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీవోసీ శ్రీనివాసరావు, ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ ఎన్ఎంయూ రాష్ట్ర నాయకుడు ఎల్లయ్యలు పలు సూచనలు చేశారు. ఎన్ఎంఆర్‌లో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫామ్, రెయిన్‌కోట్ పంపిణీ చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు రఘురామయ్య, బీజేపీ సీనియర్ నాయకులు జి. చక్రవర్తి, బి. నగేష్, రమణారెడ్డి, వంశీకృష్ణ, మల్లికార్జున, ఉన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి





**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ట్రాన్స్‌కో అధికారులు , సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రాఘవేంద్ర అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపం సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులే విద్యుత్ సంస్థకు ప్రధానమని, వారి దగ్గర నుంచి ఫోన్ వచ్చినప్పుడు వారి సమస్యను పూర్తిగా ఆలకించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ వినియోగదారులు కూడా ప్రస్తుతం ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్న దృష్ట్యా విద్యుత్ అంతరాయాలు ఉంటాయని, కేవలం వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకే ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**- బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి** కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో 8 కోట్ల మేర మొండి బకాయిలు ఉన్నాయని, వాటిపై ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో వసూలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ అధికారులకు సూచించారు. ప్రధానంగా ఇందుకూరుపేట, ఊటుకూరు గ్రామాల్లో ఆక్వాకు సంబంధించి ఈ మొండి బకాయిలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వినియోగదారులు కూడా సకాలంలో ట్రాన్స్‌కోకు చెల్లించాల్సిన బిల్లులను చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో ఎటువంటి సమస్యలు లేవని, ట్రాన్స్‌కో అధికార సిబ్బంది అంతా వినియోగదారులకు అందుబాటులో ఉన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి, డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈవో మహేష్, ట్రాన్స్‌కో ఉద్యోగులు ఉన్నారు.

## రెండు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు మంజూరు



**కోవూరు, అక్టోబరు 24ప్రభాతవార్త :** కోవూరు ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలో కొడవలూరు, ఇనమడుగు సెంటర్ ప్రాంతాల్లో రైల్వే శాఖ ఆధ్వర్యంలో రెండు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు మంజూరు కావడం అవి టెండర్ దశ పూర్తికావడం జరిగిందని ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డీఈ కార్యాలయంలో రైల్వే శాఖకు సంబంధించిన ఇంజనీరు తెచ్చిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి సంబంధించిన మ్యాప్‌లను ఆయన పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై రెండు ప్రాంతాల్లో త్వరలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణానికి సంబంధిత రైల్వే శాఖ టెండర్లు కూడా పూరినత చేయడం జరిగిందన్నారు.

**- రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం** బుచ్చి నుంచి ఊటుకూరు వరకు 8 కోట్ల మేర రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పూర్తి చేయడం జరిగిందని, అవి టెండర్ దశలో ఉన్నాయని ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్ అన్నారు. అదేవిధంగా ఊటుకూరు పల్లిపాలెం , ఎంబ్రిబ్రి రోడ్డు నుంచి కోవూరు మీదుగా గంగవరం వరకు 3.5 కోట్లతో రోడ్డు నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. పూర్తయిన తర్వాత త్వరలోనే ఈ పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజల నిరీక్షణ వృధా..

### - నాలుగు నెలలుగా ఆగిపోయిన ఎత్తిపోతల పథకం పనులు

### - రోడ్డుపై తవ్విన గుంతను రైతులే పోడ్చుకున్న వైనం



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** పెన్నా నది నుంచి ఎత్తిపోతల పథకం పూర్తయి కొమ్మర పూడి చెరువులు నిండుతాయన్న ఆశలు నీరుగారిపోయాయి. గత నాలుగు నెలల క్రితం, రెండవ దఫా కొమ్మరపూడి ఎత్తిపోతల పథకం పనులు ఆగిపోయాయి. పైపులైను ఏర్పాటు కోసం గ్రామంలోని గిరిజన కాలనీ వద్ద రోడ్డును అడ్డంగా తవ్వి కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోవడంతో రవాణా సవ్యంగా సాగక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఈ నాలుగు నెలలు ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణించారు. ఇప్పటి వరకు పైపులైను పనులు ప్రారంభమవుతాయని ఆశగా ఎదురు చూశారు. శుక్రవారం చేసేది లేక కనీసం ఆటోలైనా అంతరాయం లేకుండా ప్రయాణిస్తాయని, పైపులైన్ పనుల కోసం తవ్విన గుంతను రైతులే పూడ్చేశారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకున్న తరుణం గనుక గ్రామంలోకి ఆటోలలో రసాయన ఎరువులను రవాణా చేసేందుకు అనువుగా రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా కొమ్మరపూడి ప్రజలు గ్రామానికి పైపులైన్ ద్వారా పెన్నా నీరు చేరుకుంటుందని పెట్టుకున్న ఆశలు నిరాశలయ్యాయి. ఎత్తిపోతల పథకం పనులు ఎప్పుడూ పూర్తి అవుతాయోనన్న నైరాస్యంలో రైతుల ఎదురుచూపే మిగిలింది.

## గుండ్లపాలెం ప్రధాన రహదారి సమస్యపై టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలన



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ గుండ్లపాలెం ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రధాన రహదారిని పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి. వర్షపు నీరు నిలిచిపోయి, రహదారిపై ఏర్పడిన గుంటలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గుండ్లపాలెం నుండి నెల్లూరు వెళ్లే ప్రధాన రహదారిపై నిల్వ ఉన్న నీటిని తొందరగా తొలగించి రోడ్డు గుంటలను అత్యవసరంగా మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రత, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి చాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, 17వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఊటుకూరు దత్తాత్రేయ, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంచాల విజయభాస్కర్, టీడీపీ నాయకులు పట్టంగి అజయ్, ఉయ్యాల రవీంద్ర, గుంజి శ్రీనివాసులు, వెంకట రమణయ్య, చెంచు రామయ్య, వల్లెపు బాబు, వల్లం విజయ్, రవి, మస్తానయ్య, సుధీర్, సుధాకర్, మల్లి, సుధా, చాన్ భాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం గ్రామ సర్పంచ్ పదవి నుండి సస్పెండ్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 24, ప్రభాతవార్త** వెంకటాచలం మండలం వెంకటాచలం గ్రామ పంచాయతీ నందు నిధులు దుర్వినియోగం జరిగినదని రమేష్, ఇతర గ్రామస్థులచే సమర్పించబడిన ఫిర్యాదు మేరకు డివిజినల్ పంచాయతీ అధికారి, కావలి వారి అధ్వర్యంలోని విచారణ కమిటీ ఏర్పాటు చేయగా, సమర్పించిన నివేదిక నందు మండల రాజేశ్వరి సర్పంచ్, వెంకటాచలం గ్రామ పంచాయతీ వారు గ్రామ పంచాయతీ నిధులురూ.5,77,284.00లు దుర్వినియోగము చేసియున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఆమె భర్త వెంకటశేషయ్య అకౌంటుకు రూ.81,42,220.00 లు లబ్దిదారులు కాని వారి అకౌంటుకు రూ.4,81,268.00లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ అకౌంటుకు రూ.1,84,668.00లు, ఒక పంచాయతీ కార్యదర్శి కుమారుడు ఖాతాకు రూ.13,94, 527.00లు వివిధ పంచాయతీ కార్యదర్శుల వారి సొంత ఖాతాలకు రూ.5,56,258.00లు జమ చేసియున్నారన్న అంశమై వారికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 249(6) మేరకు జిల్లా కలెక్టరుకి సంక్రమించిన అధికారముల మేరకు మండల రాజేశ్వరిని మూడు (3) నెలల పాటు సర్పంచ్ పదవి నుండి సస్పెండ్ చేయడమైనదని ,డిపిఓశ్రీధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు అ కాలములో పనిచేసిన గ్రేడ్ III, గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శైన జి.సుబ్రహ్మణ్యం, యం. భారతిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ మిగిలి గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శులైన కె. శ్రీనివాస రావు, షేక్ అల్లి భాషా, ప్రత్యేకాధికారులుగా భాధ్యతలు నిర్వహించిన ఎంపిడిఓ ఎ. సరళ, ఈఓపిఆర్‌డి సి.హెచ్. రవీంద్ర బాబు, రిటైర్డ్ ఎంపిడిఓ బి. శ్రీనివాసులపై తదుపరి క్రమశిక్షణా చర్యల నిమిత్తము ప్రతిపాదనలను కమీషనర్, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి వారికి సమర్పించడమైనదని డీపీఓ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో సందేహాలు, ఫిర్యాదుల పరిష్కార మార్గం



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 24,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని కమిషనర్ వై.ఓ నందన్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి సందేహాలు, ఫిర్యాదులు, తదితర అంశాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు వివిధ అంశాలపై 15 మంది పౌరులకు ఓపెన్ ఫోరం కార్యక్రమం ద్వారా సందేహాల నివృత్తి చేసి అవగాహన కల్పించామని, భవన నిర్మాణాలకు సంబంధించి వివిధ సమస్యలకు పరిష్కారం అందించామని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, ఏ.సీ.పీ.లు, బిల్డర్లు, లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్, టీ.పీ.బి.వోలు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-విద్య :** జాతీయస్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో నారాయణ విద్యార్థులు అత్యంత ప్రతిభను చాటి విజేతలుగా నిలవడం అభినందనీయమని విద్యాసంస్థలు జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. యూత్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఇండియా (వైయస్.పి.ఎ.ఐ) ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో 11న జరిగిన జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక హరినాథపురంనం దుగల నారాయణ జూనియర్ కళాశాలలో శుక్రవారం క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణా విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా పోటీలు, యోగా, స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే ఈ ఏడాది నుండి నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ నేతృత్వంలో దిశా పేరుతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణానిస్తున్నామన్నారు. పంజాబ్ లో జరిగిన జాతీయ స్థాయి క్రికెట్ క్రీడా పోటీలలో తమ విద్యార్థులు కుశ్వంత్, మన్సూర్, మనోజ్‌లు విజేతలుగా నిలవడం నెల్లూరు కే గర్వకారణం అన్నారు. వచ్చేనెల అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో విజయం సాధించి సింహపురి ఖ్యాతిని దేశం నలుమూలల చాటి చెప్పాలని ఆయన ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోర్ డీన్ శ్రీనివాసులు, డీన్ వర్ధని, ప్రిన్సి పాళ్ళు నాగార్జున, లక్ష్మయ్య, కామాక్షి , కోచ్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-విద్య :** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖశైవ క్షేత్రం అరుణాచలంలో తమ సంస్ద ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని ఆర్టీసీ డిపో2 మేనేజర్ షేక్.కరిమున్నీసా తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ ఆవరనలోని డిపో మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు ఈనెల 26, నవంబరు 2,4,9,16 తేదీల్లో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరుతాయన్నారు. అరుణాచలంవెల్లి తిరిగి నెల్లూరుకు రావటానికి రూ.1200 ధరగా నిర్ణయించటం జరిగిందన్నారు.ఈబస్సుల్లో ప్రయాణించాలనుకునేవారు సర్వీసునెంబర్ 94833 నెంబర్‌తో అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9959225642, 9000323612 నెంబర్లకు కాల్ చేయ్యాలని కరిమున్నీసా కోరారు. ఈ కార్యక్రమంలో 2డిపో సిఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం:** విజయవాడలోని తమ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు నేడు(శనివారం) ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఆర్టీసీ డిపో2 మేనేజర్ షేక్.కరిమున్నీసా తెలిపారు. శుక్రవారం ఆమే ప్రభాతవార్తతో మాట్లాడారు. డిపో2 పరిధిలో బస్సుల నిర్వహణ, డిపో2 బస్సుల్లో నిత్యం ప్రయాణించే వారి సలహాలు సూచనలు తమకు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయ్యాలని కోరారు. ప్రయాణీకులు 9959225642 కాల్ చేసి ఏదైనా ఫిర్యాదులు,సలహాలు ఉంటే ఇవ్వాలన్నారు.

## కర్నూల బస్సు ప్రమాద ఘనట దిగ్భ్రాంతిని కలిగించింది




**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త-విద్య :** శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు హైవేలో జరిగిన బస్సు దగ్దం ప్రమాద సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. బస్సు ప్రమాద ఘటనలో గాయాలైన వారు త్వరిత గతిన కోలుకోవాలన్నారు. అలాగే మృతిచెందిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని , బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్సీ కోరారు.

## వార్త పత్రిక ఎఫెక్ట్ స్పందించిన తహసీల్దార్

### - మల్లికార్జునపురం భూముల చుట్టూ రాజకీయ చీకట్లు



**తోటపల్లి గూడూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని మల్లికార్జున పురం పంచాయతీ పరిధిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై భూ మాఫియాలు బొక్కసొల్లు వేసి నట్లు వెలుగు చూసింది. పంచాయతీ కార్యాల యం కోసం గుర్తులు వేసిన భూములపై కొందరు ఆక్రమదారులు గుర్తులు పీకేయడంతో గ్రామంలో కలకలం రేగింది.ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ సుదీర్‌కి ఫిర్యాదు చేయగా, ఆయన వెంటనే స్పందించి సర్వేయర్లతో భూమిని పరిశీలించాలని ఆదేశించారు.

**- ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించలేరు:** అవసరమైతే పోలీస్ చర్యలు తప్పవు" అని తహసీల్దార్ హెచ్చరించారు. సర్వే నంబర్ 421లో 3.65 ఎకరాలు, 43లో 1.35 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు భూ బకాసురులు అక్రమంగా అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని నేతలు ఆరోపించారు.

**- పేదలకు ఇళ్ల కట్టుకునే స్థలం లేకపోతే:** భూ మాఫియాలు మాత్రం కోట్లకు పైగా లాభాలు పొందుతున్నాయని వారు మండిపడ్డారు. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, ఇళ్ల లేని పేదలకు కేటాయించాలని నేతలు డిమాండ్ చేశారు. వార్త పత్రికలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తహసీల్దార్‌పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.